భూ నిర్వాసితులకు పరిహారం పెంచాల్సిందే..

- లేదంటే సొంత పార్టీ, ప్రభుత్వంపైనే తిరగబడతా..
- కాంట్రాక్టర్లకు పెంచినప్పుడు రైతులకు ఎందుకు పెంచరు?
- జడ్చర్ల ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే అనిరుధ్‌రెడ్డి

నవాబ్‌పేట, సెప్టెంబర్13 : ఉదండాపూర్ రిజర్వాయర్‌లో భూములు కోల్పోయిన నిర్వాసిత రైతులకు పరిహారం పెంచాల్సిందేనని జడ్చర్ల ఎమ్మెల్యే జనుంపల్లి అనిరుధ్‌రెడ్డి పేర్కొన్నారు. ఉదండాపూర్ రిజర్వాయర్ నిర్మాణంలో భాగంగా భూములు కోల్పోయిన ఉదండాపూర్, దేవునిగుట్ట తండా నిర్వాసిత రైతులతో ఎమ్మెల్యే మాట్లాడారు. తాను ఎప్పుడూ రైతులకు అండగా ఉంటానని స్పష్టం చేశారు. భూ పరిహారం పెంచకపోతే సొంత ప్రభుత్వంపైనే తిరగబడతానని హెచ్చరించారు. ఆర్‌అండ్‌ఆర్ ప్యాకేజీ కింద 2016లో ఎకరానికి 6.50లక్షల పరిహారాన్ని ప్రకటించారని, ఇప్పుడు కూడా అదే పరిహారాన్ని ఇస్తామని చెప్పడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. ఈ ప్రాంతంలో భూముల ధరలు అప్పుడ ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎలా ఉన్నాయో ఒక్క సారి ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని కోరారు. రిజర్వాయర్‌లో ఎక్కువగా నష్టపోయింది వల్లూరు, ఉదండాపూర్ రైతులేనని ఈ విషయాన్ని సంబంధిత మంత్రికి వివరించినట్లు తెలిపారు. డీజిల్ ధరలు పెరిగాయని కాంట్రాక్టర్లు చెబితే వారికి రూ.వందల కోట్లు పెంచారని మరి రైతులకు ఎందుకు పెంచడం లేదని ప్రశ్నించారు. ఈనెల 20వ తేదీన ప్రాజెక్టు పనులను పరిశీలించనున్నట్లు తెలిపారు. పునరావాసం, పరిహారం పెంపు ఫైలు పరిశీలనలో ఉందని, అధికారులు చెబుతున్నారని పెంచకపోతే అప్పుడు తదుపరి కార్యాచరణ ప్రకటిద్దామని వివరించారు. అంతలోపు ప్రాజెక్టు పనులు ప్రారంభించనున్నట్లు తెలిపారు. రైతులంతా సహకరించాలని ఎమ్మెల్యే కోరారు. కార్యక్రమంలో స్పెషల్ కలెక్టర్ ముకుందరెడ్డి, అదనపు కలెక్టర్ మోహన్‌రావు, ఇరిగేషన్ ఎస్ఈ శ్రీనివాస్ పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యంతో చదవాలి

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

మొక్క నాటి నీళ్లు పోస్తున్న ఎమ్మెల్యే యెన్నం

హన్వాడ, సెప్టెంబర్ 13 : విద్యార్థులు ఉన్నత లక్ష్యాలతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని బుద్దారం ప్రభుత్వ పాఠశాలకు బెంచీలను పంపిణీ చేసి పాఠశాల ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రభుత్వం అందించే సౌకర్యాలను సద్వినియోగం చేసుకొని ఉన్నతంగా ఎదగాలని సూచించారు. కార్యక్రమంలో తాసీల్దార్ కిష్టానాయక్, ఎంఈవో రాజునాయక్, కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మహేందర్ తదితరులు పాల్గొన్నారు.

మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

ప్రొసిడింగ్ కాపీలు అందజేస్తున్న ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి

మహిళా శక్తి క్యాంటీన్ ప్రారంభం..

కృష్ణ, సెప్టెంబర్ 13 : మహిళలకు చేయూతను అందించేందుకు మండలంలోని గుడెబల్లూర్ పంచాయతీ పరిధిలోని టైరోడ్ వద్ద ఇందిరమ్మ మహిళాశక్తి క్యాంటిన్‌ను కలెక్టర్ సిక్తా పట్నాయక్, ఎమ్మెల్యే శ్రీహరి ప్రారంభించారు.

సత్తాచాటాలి..

మక్తల్, సెప్టెంబర్ 13 : సౌత్‌జోన్ సైక్లింగ్ పోటీల్లో సత్తా చాటి విజయం సాధించాలని మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈనెల 9న నిర్వహించిన పోటీల్లో 23మంది బాలబాలికలు ఎంపికకాగా, ఈనెల 14, 15 తేదీల్లో నిజామాబాద్ జిల్లాలో జరిగే సౌత్‌జోన్ సైక్లింగ్ పోటీలో పాల్గొననున్నారు. వీరికి ఎమ్మెల్యే శుక్రవారం తన నివాసంలో క్రీడా దుస్తులను పంపిణీ చేశారు. జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి గోపాలం, పీడీలు రూప, స్వరూప పాల్గొన్నారు.

కృష్ణ/మాగనూరు, సెప్టెంబర్ 13 : మహిళల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తున్నట్లు మక్తల్ ఎమ్మెల్యే వాకిటి శ్రీహరి అన్నారు. శుక్రవారం కృష్ణ మండలంలోని కున్సి, హిందూపూర్ రైతు వేదికల్లో ఏర్పాటు చేసిన మహాలక్ష్మి పథకంలో భాగంగా సబ్సిడీ గ్యాస్ సిలిండర్ లబ్ధిదారులకు ప్రొసిడింగ్‌లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మహిళా సాధికారత, పేదలపై ఆర్థికభారాన్ని తగ్గించేందుకు రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తున్నదన్నారు. గ్యాస్ సబ్సిడీ డబ్బులు నేరుగా వారి అకౌంట్‌లో జమ అవుతాయని తెలిపారు. అలాగే మాగనూర్ మండలంలోని వడ్వాట్, కొత్తపల్లి గ్రామాల్లో గ్యాస్ సిలిండర్ ప్రొసిడింగ్‌లను ఎమ్మెల్యే లబ్ధిదారులకు అందజేశారు.

బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

జడ్చర్ల, సెప్టెంబర్ 13 : బాలికలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని జడ్చర్ల అదనపు కోర్టు న్యాయమూర్తి మహ్మద్ ముద్దాసిర్ అన్నారు. శుక్రవారం జడ్చర్లలోని ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాలలో ఏర్పాటు చేసిన న్యాయవిజ్ఞాన సదస్సుకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ మైనర్ బాలికలు కనీస చట్టాలపై అవగాహన పెంచుకొని చట్టాలను ఉపయోగించుకొని తమను తాము కాపాడుకోవాలని సూచించారు.

28న జాతీయ లోక్ అదాలత్

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 12 : రాష్ట్ర న్యాయసేవాధికార సంస్థ ఆదేశాల మేరకు ఈ నెల 28న జిల్లాలోని అన్ని కోర్టుల్లో జాతీయ లోక్ అదాలత్ నిర్వహించనున్నట్లు మహబూబ్‌నగర్ కోర్టు ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాపిరెడ్డి తెలిపారు. శుక్రవారం జిల్లా కోర్టులోని తన చాంబర్లో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 28న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీపడే కేసులను పరిష్కరించుకోవచ్చని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

KIDNY STONES
★మూత్ర పిండాల్లో రాళ్ల సమస్యకు ఆపరేషన్‌లేని హోమియో పరిష్కారం, 47 సం. అనుభవంతో 100% గ్యారంటీ, జయసూర్య హోమియోక్లినిక్ A Centre for Kidny Stones Opp: రైల్వే డిగ్రీ కాలేజ్, మెట్రో పిల్లర్ నం. 1058, తార్నాక, సికింద్రాబాద్. ఫోన్:
9866007924, 9550336677, 040-27000580
NT- 332617

ప్రకటన
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్రైయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777748

ఉమ్మడి గండీడ్ మండల బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేసిన పోలీసులు

ఊట్కూర్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

మక్తల్ : పోలీస్‌స్టేషన్‌లో నాయకులు

అడ్డాకులలో బీఆర్ఎస్ నాయకులు

ప్రశ్నిస్తే అరెస్ట్‌లు చేస్తారా?

- బీఆర్ఎస్ నాయకుల ముందస్తు అరెస్ట్
- పోలీసుల తీరుపై గులాబీ నేతల ఫైర్

మహబూబ్‌నగర్‌లోని వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

దేవరకద్రలో అరెస్టు అయిన బీఆర్ఎస్ నాయకులు

భూత్పూర్ పోలీస్‌స్టేషన్‌లో చైర్మన్, బీఆర్ఎస్ నాయకులు

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 13 : మహబూబ్‌నగర్‌లో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ముందస్తు ఆరెస్టు చేశారు. ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి ఇంటిపై దాడికి నిరసనగా గులాబీ పార్టీ నేతలు హైదరాబాద్ తరలివెళ్తారని శుక్రవారం వన్‌టౌన్, రూరల్ పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ మాపైనే దాడులు చేసి మమ్మల్నే అరెస్ట్ చేస్తారా అంటూ ప్రశ్నించారు. రాష్ట్రంలో దుర్మార్గమైన పాలన సాగుతున్నదని మండిపడ్డారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు శివరాజ్, కౌన్సిలర్లు నవకాంత్, శ్రీనివాస్‌రెడ్డి, పాతూరు శ్రీనివాస్, పాలసత్తి, చిట్యాల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మదాబాద్, గండీడ్ మండలాల్లో..

మహ్మదాబాద్, సెప్టెంబర్ 13 : ఉమ్మడి గండీడ్ మండల బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం మహ్మదాబాద్ పోలీసులు ముందస్తు అరెస్టు చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో పీఏసీసీఎస్ డైరెక్టర్ వెంకటయ్య, మాజీ సర్పంచ్ గోపాల్, నాయకులు ఉన్నారు.

కాంగ్రెస్ అరాచకాలను ఎండగడుతాం..

ఊట్కూర్, సెప్టెంబర్ 13 : రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ చేస్తున్న అరాచకాలను ఎండగడుతామని మాజీ జెడ్పీటీసీ అరవిందకుమార్ అన్నారు. గురువారం అర్ధరాత్రి బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకొని పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అక్రమ అరెస్టులను బీఆర్ఎస్ నేతలు ఖండించారు. అరెస్టయిన వారిలో మాజీ ఉపసర్పంచ్ రహెమాన్, బీఆర్ఎస్ మండల యువజన అధ్యక్షుడు ఆనంద్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు వెంకటేశ్‌గౌడ్, తరుణ్, గంగాధర్ చారి తదితరులు ఉన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, సెప్టెంబర్ 13 : బీఆర్ఎస్ నేతలను పోలీసులు అర్ధరాత్రి అరెస్ట్ చేయడంపై పార్టీ నేత రాజుల ఆసిరెడ్డి, మండల అధ్యక్షుడు మైపాల్‌రెడ్డి తీవ్రంగా ఖండించారు. ప్రజా పాలన అంటూ ప్రశ్నించే వారి గొంతునొక్కుతున్నారని మండిపడ్డారు. కాగా, మహిళలని చూడకుండా హైదరాబాద్‌లోని సూరారం పోలీస్‌స్టేషన్‌కు తరలించారని పాలమూరు జిల్లా సోషల్ మీడియా ఇన్‌చార్జి ఆశాప్రియ ఆవేదన వ్యక్తం చేశారు. అరెస్ట్ అయిన వారిలో నాయకులు చిన్న హన్మంతు, అన్వర్ హుస్సేన్, నరసింహారెడ్డి, సాగర్, నేతాజీ రెడ్డి, ఈశ్వర్‌యాదవ్, తిర్లపురం కృష్ణ ఉన్నారు.

అరెస్ట్ హేమమైన చర్య..

మహబూబ్‌నగర్ అర్బన్, సెప్టెంబర్ 13 : బీఆర్ఎస్ నాయకులను అర్ధరాత్రి అరెస్ట్ చేయడంపై బీఆర్ఎస్ నేత, మూడా మాజీ చైర్మన్ గంజి వెంకన్న, మున్సిపల్ మాజీ చైర్మన్ నర్సింహులు, మర్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రహెమాన్, నాయకులు జావేద్, శివకుమార్ శుక్రవారం ప్రకటనలో ఖండించారు.

మాగనూరులో..

మాగనూరు, సెప్టెంబర్13 : మండల కేంద్రంలో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు ఎల్లా రెడ్డి అరెస్టులను ఖండించారు. అరెస్ట్ అయిన వారిలో పీఏసీసీఎస్ చైర్మన్ వెంకట్‌రెడ్డి, ఈశ్వర్‌యాదవ్, రాములు అశోక్‌గౌడ్, మారెప్ప, డిజిల్ సాబెన్న, ముల్లా బాబు, వెంకటేశ్ తదితరులు ఉన్నారు.

మూసాపేటలో..

మూసాపేట, సెప్టెంబర్ 13 : మూసాపేట మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలను పోలీసులు శుక్రవారం ముందస్తు అరెస్టు చేశారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు లక్ష్మీనరసింహ యాదవ్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, బీఆర్ఎస్ యూత్ మండలాధ్యక్షుడు చంద్రశేఖర్, నాయకులు శ్రీనివాసులు, నర్సింహులుగౌడ్, రఘురాములు, బాలన్న, మధు, రెడ్డిరాజు, వెంకటేశ్, బాలయ్య, నాగరాజు, రాజు, మల్లేశ్, రవి, మన్నెం తదితరులు ఉన్నారు.

అడ్డాకులలో..

మూసాపేట(అడ్డాకుల), సెప్టెంబర్ 13 : అడ్డాకులలో పోలీసులు బీఆర్ఎస్ నాయకులను ముందస్తు అరెస్టు చేశారు. అరెస్టు అయినవారిలో మాజీ రైతుబంధు అధ్యక్షుడు తిరుపతిరెడ్డి, మాజీ ఎంపీటీసీ రంగన్నగౌడ్, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఖాజాగోరి, నాయకులు చంద్రమోహన్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, శ్రీనివాసులు, బాలరాజు, రాజేందర్, వెంకటేశ్, చంద్రకాంత్, డేవిడ్, దేవదానం, కృష్ణయ్య యాదవ్, సందీప్, రమేశ్, ప్రశాంత్, శ్రీనివాసులు ఉన్నారు.

దేవరకద్రలో..

దేవరకద్ర, సెప్టెంబర్ 13 : దేవరకద్రలో బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తుగా అరెస్టుచేశారు. అరెస్ట్ అయినవారిలో మండల అధ్యక్షుడు జెట్టి నరసింహారెడ్డి, సహకార సంఘం అధ్యక్షుడు డోకూర్ నరేందర్‌రెడ్డి, కొండా భాస్కర్‌రెడ్డి, బాలరాజు, చల్మారెడ్డి, యుగేందర్‌రెడ్డి, పురేందర్‌గౌడ్, రాధాకృష్ణ, జక్కీ, ఖాజా, హన్మిరెడ్డి, కొండల్, గుంతపల్లి అంజి, శ్రీనివాస్‌రెడ్డి తదితరులు ఉన్నారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, సెప్టెంబర్ 13 : భూత్పూర్‌లో బీఆర్ఎస్ నాయకులను ఎస్సై చంద్రశేఖర్, పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట అయిన వారిలో మున్సిపల్ చైర్మన్ సత్తూర్ బస్వరాజ్‌గౌడ్. ఫ్లోర్ లీడర్ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ సర్పంచ్ సత్తూర్ నారాయణగౌడ్, సింగిల్‌విండో డైరెక్టర్ రాములు, పట్టణాధ్యక్షుడు సురేశ్‌గౌడ్, నాయకులు సత్యనారాయణ, అశోక్‌గౌడ్, ప్రేమ్‌కుమార్, మల్లేశ్, శంకర్‌నాయక్ ఉన్నారు.

ఎమ్మెల్యేలపై దాడి అమానుషం..

మక్తల్, సెప్టెంబర్ 13 : మాజీ మంత్రి హరీశ్‌రావు, ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిపై జరిగిన ఘటనలు తెలంగాణ సమాజం జీర్ణించుకోలేనిదని, కాంగ్రెస్ రౌడీరాజకీయాలు చేయడం సరికాదని ఉద్యమకారుడు రుద్రసముద్రం రామలింగం అన్నారు. శుక్రవారం మక్తల్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.

నవాబుపేటలో..

నవాబ్‌పేట, సెప్టెంబర్13 : నవాబ్‌పేట మండల కేంద్రానికి చెందిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు శుక్రవారం ఉదయం అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. బీఆర్ఎస్ నేతలు హరీశ్‌రావు, కౌశిక్‌రెడ్డిపై దాడిచేసి వారిని అక్రమంగా అరెస్టు చేశారంటూ స్థానిక నాయకులు ఆందోళనకు సిద్ధమైన తరుణంలో వారిని ముందస్తుగానే అరెస్టు చేసి స్టేషన్‌కు తరలించారు. అనంతరం సొంత పూచీకత్తుపై వారిని విడుదల చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు మాడెమోని నర్సిములు, మాజీ మార్కెట్ చైర్మన్ లక్ష్మయ్య, నాయకులు తాహేర్, మెండె శ్రీను, ఫయాజ్, అంజయ్య, నర్సింహులు, సంపత్, జైపాల్‌రెడ్డి, శేఖర్‌రెడ్డి, గిరియాదవ్, శ్రీశైలం పాల్గొన్నారు.

అక్రమ అరెస్టులు సరికాదు

బాలానగర్, సెప్టెంబర్ 13 : రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విలువలు లేకుండా పోయాయని బీఆర్ఎస్ నాయకులు పేర్కొన్నారు. మాజీ మంత్రి సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్‌రావును గురువారం అరెస్టు చేసిన నేపథ్యంలో ఆయనకు మద్దతుగా హైదరాబాద్‌కు వెళ్తున్న బాలానగర్ మండల బీఆర్ఎస్ నాయకులను శుక్రవారం పోలీసులు అరెస్టు చేశారు. అరెస్టు అయిన వారిలో బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు శ్రీనివాసరావు, మాజీ వైస్‌ఎంపీపీ వెంకటాచారి, నాయకులు యాదయ్య, చెన్నారెడ్డి, లింగూనాయక్, గణేశ్‌గౌడ్, చిల్కమర్రి నర్సింహులు తదితరులు ఉన్నారు.

నారాయణపేటలో..

నారాయణపేట, సెప్టెంబర్ 13 : హైదరాబాద్‌లో కాంగ్రెస్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ, బీఆర్ఎస్ ఎమ్మెల్యే కౌశిక్‌రెడ్డిల సవాల్ ప్రతిసవాల్ నేపథ్యంలో ముందస్తు జాగ్రత్తలో భాగంగా శుక్రవారం పట్టణంలోని బీఆర్ఎస్ నాయకులను పోలీసులు ముందస్తు అరెస్టులు చేశారు. అనంతరం సొంత పూచికత్తుపై విడుదల చేశారు.

ఆర్ధరాత్రి అక్రమ అరెస్టులు

మరికల్, సెప్టెంబర్ 13 : రాష్ట్రంలో ప్రజాస్వామ్యానికి విలువలు లేకుండా పోయాయని బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు తిరుపతయ్య అన్నారు. మండల కేంద్రంలో అరెస్టు అయిన వారిలో మాజీ వైస్ ఎంపీపీ రవికుమార్, మాజీ సర్పంచ్ గోవర్ధన్, నాయకులు రామస్వామి, అశోక్ కుమార్‌లను ఉన్నారు.

ధన్వాడలో..

ధన్వాడ, సెప్టెంబర్ 13 : మండల కేంద్రంలో బీఆర్ఎస్ నాయకులు సురేందర్‌రెడ్డి, సునీల్‌రెడ్డి, కిషన్‌నాయక్, రామకృష్ణారెడ్డి, శాంతికుమార్, ఇర్ఫాన్, వంశీగౌడ్ తదితరులను అరెస్టు చేశారు.

అణచివేతలకు లొంగేది లేదు

మద్దూర్ (కొత్తపల్లి), సెప్టెంబర్ 13 : కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులపై అణచివేత దోరణి విడనడాలని మద్దూర్ బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు వంచర్ల గోపాల్ అన్నారు. శుక్రవారం మద్దూర్ మండల బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అరెస్ట్ చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. దాడి చేస్తే సహించేది లేదు

కోస్గిలో..

కోస్గి , సెప్టెంబర్ 13 : కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై దాడికి పాల్పడితే సహించేది లేదాని గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ రామకృష్ణ అన్నారు. శుక్రవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. సమావేశంలో నాయకులు వెంకట్‌నర్సింలు, జనార్ధన్‌రెడ్డి, సాయప్ప పాల్గొన్నారు.

బాలానగర్ : పోలీస్‌స్టేషన్‌లో బీఆర్ఎస్ నాయకులు

మరికల్‌లో అరెస్టు చేసిన పోలీసులు

ధన్వాడ : బీఆర్ఎస్ నేతలను అరెస్టు చేసిన పోలీసులు

కోస్గిలో బీఆర్ఎస్ నేతను అరెస్టు చేసిన పోలీసులు

గణేశ్ నిమజ్జనానికి పకడ్బందీ చర్యలు

నారాయణపేట, సెప్టెంబర్ 13 : జిల్లాలో గణేశ్ నిమజ్జనోత్సవానికి పకడ్బందీగా చర్యలు తీసుకుంటున్నట్లు ఎస్పీ యోగేశ్ గౌతమ్ తెలిపారు. శుక్రవారం ఎస్పీ కార్యాలయంలోని కమాండ్ కంట్రోల్ రూం నుంచి ఆయన సీసీ కెమెరాలను పరిశీలించారు. అనంతరం మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 1,524 గణేశ్ విగ్రహాలను ప్రతిష్ఠించారని, ఇప్పటి వరకు 229 విగ్రహాలను నిర్వాహకులు నిమజ్జనం చేశారని పేర్కొన్నారు. పోలీసుల సూచనలకు అనుగుణంగా ఉత్సవ కమిటీ సభ్యులు నడుచుకొని ప్రశాంత వాతావరణంలో నిమజ్జనం పూర్తయ్యేలా సహాయ సహకారాలు అందించాలని కోరారు. పట్టణంలోని గణేశ్ మార్గ్ నుంచి కొండారెడ్డిపల్లి చెరువు వరకు సీసీ కెమెరాలు ఏర్పాటు చేశామన్నారు. శోభాయాత్ర సమయంలో యువకులు సంయమనం పాటించాలన్నారు. కార్యక్రమంలో ఎస్పీ సీఐ రాంలాల్, ఆర్ఐ నర్సింహ, ఐటీ కోర్ టీం శ్రీనివాసులు పాల్గొన్నారు.

నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలి

మక్తల్, సెప్టెంబర్ 13 : ఈనెల 17న వినాయక నిమజ్జనానికి ఏర్పాట్లు చేయాలని విశ్వహిందూ పరిషత్, భజరంగ్‌దళ్ నాయకులు శుక్రవారం తాసీల్దార్ సతీష్‌కుమార్, మున్సిపల్ కమిషనర్, ఎస్సైకి వినతిపత్రాన్ని అందజేశారు.

జీవితంలో ఆటుపోట్లు సహజం

నారాయణపేట, సెప్టెంబర్ 13 : మనిషి జీవితంలో ఆటుపోట్లు, విజయాలు అపజయాలు సహజమని డీఎంహెచ్‌వో సౌభాగ్యలక్ష్మి అన్నారు. ప్రపంచ ఆత్మహత్యల నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్య ఆరోగ్య శాఖ ఆధ్వర్యంలో ఈనెల 16వ తేదీ వరకు పాఠశాలలు, కళాశాలల్లో ఆత్మహత్యలపై చేపడుతున్న అవగాహన కార్యక్రమాల్లో భాగంగా శుక్రవారం పట్టణంలోని మైనార్టీ కళాశాలలో అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.

రైల్వే డబుల్‌లైన్‌కు భూపరిశీలన

దేవరకద్ర, సెప్టెంబర్ 13 : మహబూబ్‌నగర్ నుంచి కర్నూల్ రైల్వే లైన్ డబుల్ కోసం శుక్రవారం రైల్వే, రెవెన్యూ అధికారులు భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ అదనపు కలెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. డబుల్ లైన్ నిర్మాణం హైదరాబాద్ నుంచి మహబూబ్‌నగర్ వరకు పూర్తయ్యిందని, మహబుబ్‌నగర్ నుంచి కర్నూల్ వరకు నిర్మాణం కోసం సర్వే చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో రైల్వే అధికారి రవి, ఆర్ఐ శరత్, సర్వేయర్లు ఉన్నారు.

పారిశుధ్య పనులు నిర్లక్ష్యం చేయొద్దు

- కలెక్టర్ విజయేందిర బోయి

మోతినగర్‌లో వైద్య సేవలను పరిశీలిస్తున్న కలెక్టర్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, సెప్టెంబర్ 13 : ప్రజలు డెంగ్యూ, ఇతర జ్వరాల బారిన పడకుండా గ్రామాల్లో నిరంతరం పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని కలెక్టర్ విజయేందిరబోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం మహబూబ్‌నగర్ మండలంలోని ఫతేపూర్ గ్రామాన్ని కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడారు. తెలుగు చదవడం, రాయడం, అక్షరాలు గుర్తించడం వంటి అంశాలను పరిశీలించారు. అనంతరం గ్రామ పంచాయతీలో ముసాయిదా ఓటరు జాబితా ప్రచురణను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో ఎంపీడీవో కరుణశ్రీ, తాసీల్దార్ సుందర్‌రాజు, ఎంపీవో శంకర్‌నాయక్, గ్రామ కార్యదర్శి కృష్ణవేణి తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులపై అప్రమత్తంగా ఉండాలి..

మహబూబ్‌నగర్, సెప్టెంబర్ 13: డెంగ్యూ ఇతర జ్వరాలపై అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ విజయేందిరబోయి వైద్యశాఖ అధికారులకు సూచించారు. శుక్రవారం ఆమె మహబూబ్‌నగర్‌లోని మోతినగర్ ప్రాథమిక వైద్య ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్థానిక పీహెచ్‌సీలో 15 డెంగ్యూ కేసులు నమోదయ్యాయని, అప్రమత్తంగా ఉండి తగిన చర్యలు తీసుకోవాలన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లు పెంచాలి

- నారాయణపేట కలెక్టర్ సిక్తా పట్నాయక్

విద్యార్థినులతో మాట్లాడుతున్న కలెక్టర్ సిక్తా పట్నాయక్

మక్తల్, సెప్టెంబర్ 13 : మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అడ్మిషన్లను పెంచి విద్యార్థులకు మెరుగైన విద్యను అందించాలని కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. శుక్రవారం కలెక్టర్ మక్తల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ కళాశాలలో ఎంత మంది విద్యార్థులున్నారు, వసతుల గురించి ఆరా తీశారు. 80 మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్న అధ్యాపకులు కలెక్టర్‌కు తెలిపారు. అనంతరం కళాశాల మైదానంలో ఈవీఎం గోదాం ఏర్పాటుకు స్థలాన్ని పరిశీలించారు. అలాగే కళాశాలలో అదనపు గదులను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.

ధన్వాడలో పర్యటించిన ప్రోగ్రాం అధికారి

ధన్వాడ, సెప్టెంబర్ 13 : నమస్తే తెలంగాణ పత్రికలో శుక్రవారం 'విజృంభిస్తున్న వ్యాధులు.. పట్టించుకోని అధికారులు' వార్తకు స్పందించిన వైద్య ఆరోగ్య శాఖ అధికారులు శుక్రవారం మండల కేంద్రంలో డెంగ్యూ, మలేరియా తదితర వ్యాధులు ప్రబలకుండా పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోవాలని ప్రోగ్రాం అధికారి రాఘవేందర్ రెడ్డి ప్రజలకు సూచించారు. ప్రతి ఒక్కరూ తమ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అవగాహన కల్పించారు.

బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు

దేవరకద్ర, సెప్టెంబర్ 13 : బాధ్యతగా పనిచేస్తేనే గుర్తింపు లభిస్తుందని జిల్లా విద్యాశాఖ అధికారి రవీందర్ అన్నారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో మండలంలోని 23మంది ఉపాధ్యాయులకు రాష్ట్ర, జిల్లా స్థాయిలో అవార్డులు రావడంతో వారిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డీఈవో మ